జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 18 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4

## భద్రాద్రిరామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం

**నిత్యన్నదానంకు రూ.లక్ష విరాళం**



**భద్రాచలం, డిసెంబర్ 17,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారంను పురస్కరించుకొని అంతరాలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామివారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, జీలకరబెల్లం, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు. అలాగే దేవస్థానం నిత్యన్నదాన పథకంకు భద్రాచలంకు చెందిన ప్రేమనీల రూ.1,00,116 విరాళంగా అందజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్






**పటిష్టమైన బందోబస్తు మధ్య కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. పోలింగ్ పూర్తయిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని తెలిపారు, మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడిందనీ జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నార నీ అన్నారు ,దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా

మిగతా 2 లో...



# అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తాం...

**కొండరెడ్ల గిరిజన కుటుంబాలు జీవనోపాధి పెంపొందించుకోవాలి**

**విద్యార్థులకు చదువుతోపాటు వసతి సౌకర్యాలు హెచ్ఎం లు వార్డెన్ లదే బాధ్యత... బి. రాహుల్.... ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి**

**అశ్వారావుపేట, డిసెంబర్ 17,ప్రజాజ్యోతి:** కొండరెడ్ల గిరిజన కుటుంబాలు జీవనోపాధిని పెంపొందించుకునేందుకు కృషిచేయాలని, ప్రభుత్వం తరపున అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం అశ్వారావుపేట మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. మండలంలోని గాండ్లగూడెం పివి టీజీ గ్రామాలలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజన కుటుంబాల స్థితిగతులపై ఆరా తీసిన ఆయన ప్రభుత్వం ఐటిడిఏ ద్వారా అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కొండరెడ్ల గిరిజన కుటుంబాలు వారికి అవసరమైన

మిగతా 2 లో...

## ఐఈడి బాంబు నిర్వీర్యం



**చర్ల, డిసెంబర్ 17:(ప్రజాజ్యోతి):** ఛత్తీస్గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో సి ఆర్ పీ ఎఫ్ 214 బెటాలియన్ క్యాంప్ పిల్లూర్ నుండి వచ్చిన బృందం ఈ ప్రాంతంలో మందుపాతర నిర్మూలన సమయంలో ఒక ప్రెజర్ ఐ ఈ డి ని స్వాధీనం చేసుకుంది.ఈ ఐ ఈ డి ని మావోయిస్టులు పిల్లూర్–మార్వాడా రహదారి నుండి దాదాపు 300 మీటర్ల దూరంలో ఉన్న మట్టి రోడ్డుపై అమర్చారు. బీర్ బాటిల్ లో అమర్చిన ప్రెజర్ ఐ ఈ డి ని స్వాధీనం చేసుకున్నారు. భద్రతా దళాల అప్రమత్తత తో మందుపాతర నిర్మూలన సమయంలో ఐ ఈ డి ని సురక్షితంగా బలగాలు గుర్తించి నాశనం చేశారు. సి ఆర్ పీ ఎఫ్ 214 యొక్క బి డి డి బృందం ఐఈడి ని అక్కడికక్కడే విజయవంతంగా నాశనం చేసింది.

## 11మంది మావోయిస్టుల లొంగుబాటు

**లొంగిపోయిన వారిపై 37 లక్షల రివార్డ్**




2 లో...

## బైక్ ల ఢీకొనడంతో మొదలైన గొడవలో వ్యక్తి మృతి



**భద్రాచలం, డిసెంబర్ 17,ప్రజాజ్యోతి :** పాల్వంచకు చెందిన సజ్జ రవి భద్రాచలం మండలం రాజుపేటలో తన బంధువుల ఇంటికి వచ్చిన సందర్భంగా జరిగిన ఓ దుర్ఘటనలో మృతి చెందాడు. రెండు బైక్ లు స్వల్పంగా ఢీకొనడంతో మొదలైన మాటల తగాదా క్రమంగా ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో ఇరు వర్గాలకు చెందిన ముగ్గురు నుంచి నలుగురు వరకు

మిగతా 2 లో...

# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్

(మొదటి పేజీ తరువాయి...)

37,231 ఓట్లు పోలవగా , 21.27 శాతం పోలింగ్ గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్ తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు. మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీదేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి , బ్యాలెట్ పేపర్లను కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని, ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ, ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

# బైక్ ల ఢీకొనడంతో మొదలైన గొడవలో వ్యక్తి మృతి

(మొదటి పేజీ తరువాయి...)



తలకు గాయాలు అయినట్లు సమాచారం. ఘర్షణలో తీవ్రంగా గాయపడిన సజ్జ రవి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుడు సజ్జ రవికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. తండ్రి మృతి వార్తతో ఆ చిన్నారులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 11 మంది మావోయిస్టుల లొంగుబాటు

**లొంగిపోయిన వారిపై 37 లక్షల రివార్డ్**



**చర్ల, డిసెంబర్ 17:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ లోని నారాయణపూర్ లో, "పునా మార్గెం – పునరావాసం నుండి పునరుజ్జీవనం" కింద, 11 మంది మావోయిస్టులు హింసను త్యజించి జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులలో ఆరుగురు పురుషులు , ఐదుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. లొంగిపోయిన వారికి 37లక్షల రివార్డు ప్రకటించారు.నక్సలైట్లందరూ నారాయణపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాబిన్సన్ గుడియా ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు మిలిటరీ కంపెనీ సభ్యులు, ఒక ఏ సి ఏం , ఏడుగురు పీ ఏం లు ఉన్నారు. 2025లో నారాయణపూర్ జిల్లాలో మొత్తం 298 మంది మావోయిస్టు కేడర్లు లొంగిపోయారు అని అధికారులు అన్నారు .లొంగిపోయిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి ₹50,000 ప్రోత్సాహక చెక్కు అధికారులు అందచేశారు .

# అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తాం..






(మొదటి పేజీ తరువాయి...)

సంక్షేమ పథకాల వివరాలను స్థానిక అధికారులకు అందించాలని, ఈ కుటుంబాలలో పై చదువులు చదివిన విద్యార్థిని విద్యార్థులకు వృత్యాంతర శిక్షణలో అందించి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు జిపిఎస్ పాఠశాలలో విద్యనభ్యస్తున విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు వసతి సౌకర్యాల విషయంలో సంబంధిత హెచ్.ఎం, వార్డెన్ లు బాధ్యత తీసుకోవాలన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ 2 లోని అంశాలు ప్రతి పిల్లలకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని వర్క్ బుక్ నిర్వహణ ప్రతి రోజూ సక్రమంగా జరగాలన్నారు. అనంతరం మేకల బండ జిపిఎస్ అనంతారంలోని ఏజీహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన ఆయన గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలోని తరగతిగదులు, వంటగది పరిసరాలను పరిశీలించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఆయన కూలంగా మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వంట చేసిన తర్వాత ముందుగా హెచ్.ఎం, వార్డెన్ సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి నెల రెండవ శుక్రవారం నాలుగవ శుక్రవారం తప్పకుండా నిర్వహించాలని హెచ్ఎమ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తహసిల్దార్ రామకృష్ణ ఎంపీడీవో అప్పారావు హౌసింగ్ ఈఈ హేమంత్ పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఐటిడిఏ సిబ్బంది కార్తీక్, కళ్యాణ్, సిఆర్పి వరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్ళపల్లి మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి



**ఆళ్ళపల్లి. డిసెంబర్17. ప్రజాజ్యోతి:** ఆళ్లపల్లి మండలంలో స్థానిక సంస్థల తుది విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా మండల వ్యాప్తంగా 9314 ఓటర్లు పురుషులు 4641 మహిళలు 4673 ఉండగా 8205 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 88.09 శాతం ఓట్లు నమోదయ్యాయి. 12 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికలు జరగగా 8205 మంది ఇందులో పురుషులు 4142 మహిళలు 4063 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కేంద్రాల వద్దపటిష్ట భద్రతతో ఎన్నికలు నిర్వహించి మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడం పట్ల పలు రాజకీయ పార్టీలు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. 12 గ్రామపంచాయతీల సర్పంచ్ ఫలితాల వివరాల్లోకి వెళితే... ఆళ్లపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వాసం సుస్మిత, మర్కోడు కాంగ్రెస్ అభ్యర్థి సుతారి రమాదేవి అనంతోగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కల్తి వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటాపురం సిపిఐ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వజ్జ ఉమా, పాతూరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఈసం రుక్మిణి, రామంజిగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ శేఖర్, రాఘవపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామనర్సయ్య, బోడాయికుంట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏడుల్ల శ్రావణి, నడిమిగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెల్లం సంధ్య కుమారి, అడవిరామవరం కాంగ్రెస్ అభ్యర్థి పాయం సూర్యకాంతం, దొంగతోగు బిఆర్ఎస్ అభ్యర్థి బచ్చల పాపారావు, పలు పార్టీల సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలు రంగులు పూసుకుంటూ హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి.

# ఎన్నికలు ప్రశాంతం. గెలిచిన అభ్యర్థులు వీరే.

**గుండాల ప్రజా జ్యోతి 17.** గుండాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి మండలంలోని 11 గ్రామపంచాయతీలలో రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా 9 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరిగాయి 9 గ్రామ పంచాయతీల గాను 12092 మంది ఓటర్లు ఉండగా 10391 ఓట్లు పోలయ్యాయి మండల వ్యాప్తంగా 86% ఓట్లు పోయాయి గుండాల గ్రామపంచాయతీలో న్యూ డెమోక్రసీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోరం సీతారాములు గెలుపొందగా కాచినపల్లి గ్రామపంచాయతీలో న్యూ డెమోక్రసీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చేర్పుల కిషన్ రోల్లగడ్డ గ్రామపంచాయతీలో టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముఖ్య మంగమ్మ సాయన పల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కల్తీ కృష్ణవేణి గెలుపొందగా శెట్టిపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఢిల్లీ వసంతరావు గెలుపొందారు సిమ్మని గూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ బలపరిచిన ఈసం సుమలత గెలుపొందగా పడుగొని గూడెం గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ బలపరిచిన ఈ సంజీవరావు గెలుపొందగా లింగగూడెం గ్రామపంచాయతీలో తుడుం దెబ్బ బలపరిచిన చింత వెంకటేశ్వర్లు గెలుపొందారు మామ కన్ను గ్రామపంచాయతీలో కల్తీ రజిత ఏకగ్రీవంగా గెలుపొందగా దామరతోవు గ్రామపంచాయతీలో కృష్ణారావు ఏకగ్రీవంగా గెలుపొందారు













# కాంపెల్లి కనకేష్ పటేల్‌ను కలిసిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు



పాల్వంచ(టౌన్),డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):పాల్వంచ మండలంలో డిసెంబర్ 14వ తేదీన జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సత్యనారాయణపురం గ్రామపంచాయతీలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ తరపున ఘన విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు శుక్రవారం పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సత్యనారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్,వార్డు మెంబర్లు పసల దుర్గ,పసల భాస్కర్, అన్నం మంజులలు ఎన్నికల్లో తమ గెలుపుకు సహకరించినందుకు కాంపెల్లి కనకేష్ పటేల్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ,సత్యనారాయణపురం గ్రామపంచాయతీలో సర్పంచ్,ఉప సర్పంచ్‌తో పాటు ముగ్గురు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ తరపున గెలవడం పార్టీ బలాన్ని చాటుతుందని అన్నారు. భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికల్లో గ్రామం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థులకు అధిక శాతం ఓట్లు వచ్చేలా కృషి చేయాలని, గ్రామ అభివృద్ధికి సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఐక్యంగా పనిచేయాలని సూచించారు.పార్టీ భేదాభిప్రాయాలకు అతీతంగా గ్రామ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని,పార్టీ నాయకులు, కార్యకర్తలకు బిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.గెలిచిన ప్రజాప్రతినిధులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్ మాట్లాడుతూ తమ గెలుపుకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించిందని పేర్కొన్నారు.పార్టీ మద్దతుతోనే తాము ఈ పదవులను కైవసం చేసుకున్నామని,రాజకీయాలకు అతీతంగా గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.తమ గెలుపుకు సహకరించిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ బాధ్యులు వనమా వెంకటేశ్వర రావు, వనమా రాఘవేంద్రరావు, అలాగే కాంపెల్లి కనకేష్ పటేల్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నం ప్రభాకర్,వేముల ఐలయ్య, తోటలోహిసాయి తదితరులు,సత్యనారాయణపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణం



చర్ల, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి ):చర్ల మండలంలో ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో చర్ల సూపర్ బజార్ గొల్ల కట్ట వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్ర హం వద్ద హనుమాన్ చాలీసా పారాయణం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కట్ట వాస్తవ్యులు తెల్ల మేకల శ్రీను వారి సతీమణి , గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పారాయణానికి విచ్చేసిన భక్తులందరూ భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసాని పఠించటం జరిగినది. ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం ఒకరి ఇంటి వద్ద హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం ని చేస్తున్నాము అని ఆంజనేయ స్వామి వారి విగ్రహం ఉన్న ప్రతి గ్రామంలో హనుమాన్ చాలీసా పారాయణం గ్రామస్తుల పెద్దలు భక్తులుసహాయ సహకారాలతో నిర్వహించాలని అనుకుంటున్నాము అని అందుకు గ్రామస్తుల అందరూ సహకారాలు అందిస్తారని కోరుతున్నాము అని అన్నారు .

# రెండవ రోజు హోరాహోరీ...

- కంపెనీ స్థాయి క్రికెట్ పోటీల రెండవ రోజు వివరాలు





కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 17 – ప్రజాజ్యోతి : సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి.బుధవారం రెండవ రోజు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. మొదటి మ్యాచ్ కొత్తగూడెం & కార్పొరేట్ – శ్రీరాంపూర్ టీం లతో క్రికెట్ పోటీ పడటం జరిగింది. ఇందులో ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం & కార్పొరేట్ టీం 20 ఓర్లకు ఐదు వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసింది లక్ష్య చేధనలో భాగంగా శ్రీరాంపూర్ టీం 18 ఓవర్ లకు 138 పరుగులు చేసి అల్ అవుట్ (10) అయింది. అలాగే ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం (కార్పొరేట్ ) నందు ఇల్లందు & మణుగూరు టీం తో బెల్లంపల్లి & మందమర్రి టీంలకు క్రికెట్ మ్యాచ్ జరుగుతుంది. అలాగే రెండవ మ్యాచ్ మందమర్రి అండ్ బెల్లంపల్లి టీం తో ఆర్జీ–1 అండ్ ఆర్జి–2 టీం లకు నిర్వహించగా మొదటగా బ్యాటింగ్ చేసిన మందమర్రి & బెల్లంపల్లి టీం 20 ఓవర్లకు 10 వికెట్లు కోల్పోయి 104 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది ఈ లక్ష్య చేధనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ ఆర్జీ–1 అండ్ ఆర్జి–2 ఏరియా టీమ్ వారు రెండు వికెట్లు కోల్పోయి 15 ఓవర్ లాస్ట్ బాల్ కు గెలుపొందడం జరిగింది. గురువారం ఉదయం ఫైనల్ మ్యాచ్ కొత్తగూడెం & కార్పొరేట్ వర్సెస్ ఇల్లందు & మణుగూరు జరుగుతాయని అనంతరం పోటీలలో గెలిచిన టీం వారికి బహుమతులను సంస్థ ఉన్నతాధికారులతో బహుకరించడం జరుగునని కావున ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, అధికారులు యూనియన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిఎం పత్రికా ప్రకటనలు భాగంగా తెలియజేయడం జరిగింది.

# పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు చీరల పంపిణీ



పినపాక,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న అన్ని ఆశా కార్యకర్తలకు గురువారం చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక వైద్యాధికారి డాక్టర్ దుర్గాభవాని హాజరై, ఆశా కార్యకర్తలకు చీరలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య సేవల అందింపులో ఆశా కార్య కర్తల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మాతా శిశు సంరక్షణ, టీకాలు, ఆరో గ్య అవగాహన కార్యక్రమాల్లో వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో సేవలు కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్బిఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవం

- ఈ బయ్యారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్





పినపాక,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):ఎస్బిఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ బయ్యారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండలానికి చెందిన ముగ్గురు రైతులను సన్మానించడం జరిగింది . ఈ బయ్యారం గ్రామానికి చెందిన రైతులు గంద్రాతి సమ్మయ్య, ముమ్మా చించిరెడ్డి, పల్లా లక్ష్మణ్ బాబులను సన్మానించడం జరిగింది. అనంతరం బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలని , ఇటువంటి రైతులకు వడ్డీ రేటు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు రుణాలు కూడా కొత్తవి అందజేస్తున్నామని తెలియజేశారు. పూర్తి వివరాలకు ఎస్బిఐ ఈ బయ్యారం ను సంప్రదించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ కుమార్, భవాని ప్రసాద్, విజయ్ బాబు ,సిబ్బంది ముత్తయ్య, రైతులు పాల్గొన్నారు.

# చుక్కలబోడు సర్పంచ్ ఎన్నికల్లో కోరం కనకయ్య , భూక్యా దళ్ సింగ్ నాయక్ ల మధ్య వార్



టేకులపల్లి ,డిసెంబర్ 17,ప్రజాజ్యోతి :టేకులపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీలలో చుక్కలబోడు గ్రామపంచాయతీ ఒకటి. గతంలో ఈ గ్రామపంచాయతీ నుంచి ప్రస్తుత బీఆర్ఎస్ నాయకులు భూక్యా దళ్ సింగ్ నాయక్ సతీమణి భూక్యా గంగా బాయ్ ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యా రు.అయితే ఈసారి జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భూక్యా గంగా బాయ్‌కు టికెట్ ఇవ్వడానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య నిరాకరించారు.ఆయన తన అనుచరుడిగా ఉన్న భూక్యా సర్దార్‌ను బరిలోకి దింపారు. దింతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భూక్యా దళ్ సింగ్ నాయక్ బీఆర్యస్ లో చేరగా తన వర్గం నుంచి బానోత్ రామను బీఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దింపారు. ఇక్కడి నుంచి చుక్కలబోడు గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిస్థాయి రాజకీయ వార్‌గా మారాయి.భూక్యా సర్దార్, బానోత్ రామల గెలుపుకోసం శాసనసభ్యులు కోరం కనకయ్య, బీఆర్ఎస్ నేత భూక్యా దళ్ సింగ్ నాయక్‌లు నువ్వా నేనా అన్నట్లు తీవ్ర ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఓటరు కీలకంగా మారడంతో ప్రచారం ఉద్ధృతంగా సాగింది.అధికార పార్టీ నేతలు ఓటర్లను ఆకట్టుకునేందుకు ఒక్కో ఓటరుకు వెయ్యి రూపాయలు, మహిళలకు చీరలు, పురుషులకు మద్యం పంపిణీ చేసినట్లు గ్రామంలో విస్తృతంగా చర్చ సాగింది.ఈ పరిస్థితుల్లో భూక్యా దళ్ సింగ్ నాయక్ తన రాజకీయ చతురతను ఉపయోగించి, కోరం కనకయ్య వర్గం వ్యూహాలను తిప్పికొట్టి, చివరకు చుక్కలబోడు గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ రామ విజయం సాధించేలా కీలక పాత్ర పోషించారు.ఈ ఎన్నికలు కేవలం సర్పంచ్ పదవికే పరిమితం కాకుండా, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, భూక్యా దళ్ సింగ్ నాయక్‌ల మధ్య జరిగిన రాజకీయ వార్‌గా మారిందని మండల ప్రజలు విస్తృతంగా చర్చించుకోవడం విశేషం.

# సీఎంపీఎఫ్ పెన్షన్, సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ కోసం లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 17 – ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థలో పని చేసి పదవీవిరమణ పొంది ప్రతినెలా పెన్షన్ పొందుతున్న వారు, సి పి ఆ ర్ ఎం ఎస్ స్కీమ్ ద్వారా హెల్త్ కార్డ్ పొందిన ఉద్యోగులు–2026 సంవత్సరానికి గాను పెన్షన్ మరియు సి పి ఆర్ ఎం ఎస్ హెల్త్ కార్డ్ రెన్యువల్ కొరకు ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ను ఆన్లైన్ లో సమర్పించవలసి ఉన్నది. అయితే నవంబర్ నెల గడిచి పోయినప్పటికీ కూడా ఇంకా చాలావరకు పెన్షన్ దారులు, సిపిఆర్ఎంఎస్ సభ్యులు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించలేదు. దీనికోసం మాజీ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్ లోని జీవనప్రమాణ్ ఫర్ లైఫ్ సర్టిఫికెట్ ఆధార్ పేస్ ఆర్డీ ఆండ్రాయిడ్ అప్లికేషన్ల ద్వారా లేదా దగ్గరలోని మీసేవా కేంద్రం వద్దనైనా ఈ నెల 31వ తేదీ లోపల పెన్షన్ కోసం మెడికల్ కార్డు రెన్యువల్ కోసం సింగరేణి కాలరీస్ కు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించి నిరాటంకమైన పెన్షన్, వైద్య సేవలు పొందవలసినదిగా జి ఎం(పర్సనల్) వెల్ఫేర్ & సి ఎస్ ఆర్ జి.వి.కిరణ్ కుమార్ గారు పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు.

## నేడు పెద్దమ్మగుడిలో రుద్రహోమం



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 17(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండల పరిధిలోని కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో ఉన్నకనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో మాసశివరాత్రి సందర్భంగా గురువారం(డిసెంబర్ 18)న రుద్రహోమం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి,పాలకమండలి ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఆలయ ఆవరణలోని యాగశాలలో ఈ రుద్రహోమం అత్యంత వైభవంగా,శాస్త్రోక్తంగా జరగనుందని పేర్కొన్నారు.కలియుగంలో మానవులకు కలిగే కష్టనష్టాల నుంచి విముక్తి కలిగించే మహిమాన్విత హోమంగా రుద్రహోమాన్ని పురాణాలు పేర్కొంటున్నాయని తెలిపారు.ఈ హోమంలో పాల్గొన్న భక్తులకు కష్టాలు,దారిద్ర్యం, రుణబాధలు తొలగి ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలుగుతాయని వివరించారు. ఈ రుద్రహోమంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా గానీ లేదా అదే రోజు గానీ రూ.1,516/– చెల్లించి తమ గోత్రనామాలను నమోదు చేసుకొని పాల్గొనవచ్చని తెలిపారు. హోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదం అందజేయబడుతుందని చెప్పారు. ప్రత్యక్షంగా పాల్గొనలేని భక్తుల పేరుతో సంకల్పం చేసి హోమం నిర్వహించబడుతుందని వెల్లడించారు.పూర్తి వివరాల కోసం 6303408458 నంబరును సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని హోమ ఫలితాన్ని పొందాలని దేవస్థాన పాలకమండలి కోరారు.

## ప్రజా ఆధారణతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపు

- టేకులపల్లి,గోలియా తండా సర్పంచ్ పదవులు బిఆర్ఎస్ అభ్యర్థులు కైవసం
- కాంగ్రెస్ అభ్యర్థిపై గెలుపొందిన విద్యావంతుడు







**టేకులపల్లి,డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ టేకులపల్లి అభ్యర్థి బోడబాలు, గోలియా తండ అభ్యర్థి లకావత్ నాకా లు ప్రజా ఆదరణతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆశీస్సులతో సర్పంచ్ బరిలోకి దిగి అఖండ మెజారిటీతో గెలుపొందారు.అభిమానులు కార్యకర్తలు రంగులు జల్లుకొని, బనసంచాలు కాలుస్తూ, డప్పు మేళలతో ఆనందోత్సవాలతో పురవీధుల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని అభ్యర్థులు ఆనందభాష్పాలు కార్చాలు,కాంగ్రెస్ అభ్యర్థిపై గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విద్యావంతుడు బోడ బాలు ప్రజల సంతోష్ వ్యక్తం చేశారు.టేకులపల్లి గ్రామ ప్రజలకు బోడా బాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.గోలియా తండాలోని ఎన్నికల ప్రారంభం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాక వైపూ ఓటర్ల ఆదరణ ఓటుతో అభిమానాన్ని తెలిపారు.

# ఇల్లందు అధికార పార్టీదే పై"చేయి"

- 2 పంచాయతీలు కాంగ్రెస్ ఏకగ్రీవం
- పంచాయతీలలో కాంగ్రెస్ 17, ఎన్డి 4, బిఆర్ఎస్ 3, మాస్ లైన్ 1, టిడిపి 1, స్వతంత్రులు 3 గెలుపు














**ఇల్లందు, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:** 3వ విడత ఇల్లందు మండలంలో బుధవారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పై" చేయి" సాధించింది. మండలం పరిధిలో
మొత్తం 29 పంచాయతీలలో ధనియాలపాడు: సనప సావిత్రి (కాంగ్రెస్) సుభాశ్‌నగర్: వల్లాల మంగమ్మ (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక 27 పంచాయతీల పరిధిలోమొత్తం వార్డులు 274 వీటిలో
ఏకగ్రీవమైన వార్డులు 51 ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 27 పంచాయతీల్లో ఎన్నికలు జరగక వీటిలో కాంగ్రెస్ 17, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి 4, మాస్ లైన్ ప్రజాపంథా 1, బిఆర్ఎస్ 3 పంచాయతీలు, టిడిపి 1 పంచాయతీ, స్వతంత్రులు 3 పంచాయతీలలో గెలుపొందారు. కాంగ్రెస్ గెలిచిన పంచాయతీ లుపాయం స్వాతి (బాలాజీ నగర్), ఆరెం ప్రియాంక (బొజ్జాయిగూడెం), తాటి యశోద (కొమ్ముగూడెం), ఈసం బాలకృష్ణ (మామిడిగూడెం), పూనెం స్వర్ణలత (మాణిక్యారం), గుగులోత్ నాగార్జున (మిట్టపల్లి), ధారవత్ సరోజ (ముత్తారపు కట్ట), వాంకుడోత్ భారతి (పోచారం తండా), మచ్చ సాయమ్మ (పూబెల్లి), బానోత్ శారద (రెపల్లేవాడ), ధనసరి స్రవంతి (తిలక్ నగర్), మోకాళ్ల లావణ్య కృష్ణ ప్రసాద్ (సీఎస్పీ బస్తి), పాయం లలిత (ఇందిరానగర్), బోడ కిషోర్ (ఒడ్డుగూడెం), మూడు సరస్వతి (మసీవాగు), టిడిపి: చందావత్ రమేష్, (విజయలక్ష్మి నగర్ ), బిఆర్ఎస్: కుంజ సుగుణయ్య (సుదిమళ్ల), బానోత్ కోటి (బోయి తండా), ఎట్టి రమణ (మామిడి గుండాల), ఎన్డి: జర్పుల అంజలి (పోలారం), అజ్మీర బిచ్చ (కొమరారం), గొగ్గల విజయ్ కుమారి (మొండితోగు), ముక్తి రమేష్ (మర్రిగూడెం), ఇండిపెండెంట్: ఈసాల సురేష్ (రాగబోయినగూడెం), ఏప శంకర్ (చల్ల సముద్రం), జర్పుల సురేష్( లచ్చగూడెం) లు ఎన్నికయ్యారు. పోలింగ్ సమయానికి పూర్తి అయినప్పటికీ కొన్ని పంచాయతీలలో కౌంటింగ్ చాలా వరకు ఆలస్యం అవడం వల్ల ఫలితాలు రావడానికి జాప్యం అయింది. కాగా గెలుపొందిన పంచాయతీల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు సంబురాలు జరుపుకున్నారు.

## పెన్షనర్ల ఆశాజ్యోతి ధరమ్ స్వరూప్ నకారా




**భద్రాచలం, డిసెంబర్ 17,ప్రజాజ్యోతి :** వృద్ధాప్యంలో ఏ విధమైన ఆదాయం లేకుండా కష్టాలు పడి ఉద్యోగ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ రూపంలో భద్రత కల్పించిన ఆరాధ్యుడు డిఎస్ నకారా అని భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంఘం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. భద్రాచలంలో బుధవారం డివిజన్ కమిటీ పింఛన్దారుల సమావేశంలో డీఎస్ నకారా చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పింఛన్దారుల కోసం ఎన్నో పోరాటాలు చేసి సుప్రీంకోర్టు ద్వారా విజయం సాధించి పింఛన్దారులకు పెన్షన్ అమలు చేయించిన ఘనత నకారాదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ గౌరవ సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ సాహదృక్షులు శివప్రసాద్ జి మురళీకృష్ణ కార్యదర్శి ఐవి వి సత్యనారాయణ నాయకులు సూరిశెట్టి కృష్ణ బన్సీలాల్ టీ దాసు కన్నయ్య లాల్ తదితరులు పాల్గొన్నారు.

## బద్దుతండలో ఉద్రిక్తత... కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఘర్షణ





**టేకులపల్లి,17,ప్రజాజ్యోతి:** మండలంలోని బద్దుతండ పోలింగ్ కేంద్రం వద్ద బుధవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఓటు వేసేందుకు వచ్చిన ఒక ఓటరును కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకోవడంతో వివాదం మొదలైంది. దీనిని బీఆర్ఎస్ వర్గీయులు వ్యతిరేకించడంతో ఇరుపక్షాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగాయి. దీంతో కేంద్రం వద్ద కొంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బందోబస్తు పెంచి పోలింగ్ ప్రక్రియను పునః ప్రారంభించారు.

## ఆండాళ్లమ్మవారికి తొలి తిరువీధి సేవ

**భద్రాచలం, డిసెంబర్ 17,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఆండాళ్లమ్మవారికి తొలి తిరువీధి సేవ నిర్వహించారు. ఉదయం ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కోదాడకు చెందిన ఎస్టీపీ సువర్ణ తిరుప్పావై ప్రవచనం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి తిరువీధి సేవ ప్రారంభమైంది. రామాలయం నుంచి రాజవీధి, రంగనాయకులగుట్ట, తాతగుడి సెంటరు మీదుగా సాగింది. అనంతరం అమ్మవారు ఆలయంకు చేరుకున్నారు. అనంతరం తీర్థగోష్టి శాత్తుమురై, నివేదన నిర్వహించారు.

